రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్
మోడల్ పేపర్

సమయం : 2 ½ గం॥

విద్యార్థి పేరు : ....
విషయం : సాంఘికశాస్త్రం

రోల్ నెంబర్ : ....
తరగతి : 7వ తరగతి

విద్యాప్రమాణం	వి.ప్ర- I	వి.ప్ర- II	వి.ప్ర- III	వి.ప్ర- IV	వి.ప్ర- V	వి.ప్ర-VI	మొత్తంపై గ్రేడు
గ్రేడు							

I. భావనల అవగాహన

1. నీటి ఆవిరి నుండి మేఘాలు ఎలా ఏర్పడతాయో వివరించండి.
2. తప్పుగా ఉన్న వాక్యాలను సరిచేయండి.

   ఎ. నీరు మైదానాల నుండి పీఠభూములకు ప్రవహిస్తుంది.

   బి. మైదానాలలో ఇసుక, కంకర పొరలున్నాయి.

   సి. భూగర్భ జలాలు ఎప్పుడూ ఎండిపోవు.

   డి. తీరప్రాంతాలలో బావులను తవ్వడం సులభం.
3. పోటు పాటుల ఉపయోగాలను తెలపండి.
4. ఓడ రేవులను లోతైన సముద్రపు భాగంలో, ఆఖాతాలలో ఎందుకు నిర్మిస్తారు?
5. నైజీరియన్ల ఆహార మరియు వాణిజ్య పంటలను ఉదహరించండి.

II. చదివిన దానిపై అవగాహన మరియు వివరించి చెప్పడం.

మీ పాఠ్య పుస్తకం 7వ పాఠంలో 70వ పేజీ 2వ పేరా నుండి 71వ పేజీ మొదటి పేరా వరకు గల బానిసల వర్తకం గురించి చదివి క్రింది ప్రశ్నకు వివరంగా జవాబు ఇవ్వండి.

6. అమెరికా వారికి బానిసలు ఎందుకు అవసరమయ్యారో తెలిపి బానిసల స్థితిగతులను వర్ణించండి.

III. సమాచార నైపుణ్యము

7. మత్స్యకారుల జీవన విధానం మీద చిత్రాలను సేకరించి ఆల్బం తయారు చేయడం (4వ పాఠం) అనే ప్రాజెక్టును పిల్లలతో నిర్వహింపజేసి, వారు చేసిన పనిని బట్టి తగిన గ్రేడులను ఇవ్వవలెను.
8. ఫ్రాన్సులోని వ్యవసాయ సంబంధ అంశములను గురించి తెలిపే ఒక పట్టిక ఈ కింద ఇవ్వబడింది. దీని ఆధారంగా మీ ప్రాంత వ్యవసాయ సంబంధ అంశాల గురించి ఒక పట్టికను తయారు చేయండి.

క్ర.సం	ఫ్రాన్సు	వివరాలు
1	కాలములు	చలికాలం, వసంతకాలం, వేసవికాలం, శరత్కాలం
2	పంటలు	- ముఖ్య పంట గోధుమ - ఇంకా మొక్కజొన్న, రే, ద్రాక్ష మొదలగునవి
3	భూ కమతాల పరిమాణం	- చాలా ఎక్కువ - 50 నుండి 100 ఎకరాలు

IV. కారణ కారక సంబంధాలు

9. ఐరోపా వాసుల జీవన విధానం మీద, అట్లాంటిక్ మహాసముద్రం ఎటువంటి ప్రభావం చూపుతున్నది.?
10. ఫ్రాన్సులో పశుసంపదకు సహజ కారకాలు ఎలా దోహదపడుతున్నాయి.
11. భూగర్భజలాలను తిరిగి నింపవలసిన ఆవశ్యకతను గురించి ఆలోచించి రాయండి.

V. మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన

12. ఇవ్వబడిన యూరప్ రాజకీయ పటంలో క్రింది వానిని గుర్తించండి.

    1. మధ్యధరా సముద్రం 2. పోర్చుగల్ 3. నార్వే 4. ఐస్‌లాండ్ 5. ఇటలీ

13. పాఠ్యపుస్తకం 62వ పేజీ (6వ పాఠం)లో దిగువ భాగాన ఉన్న పోస్టర్‌ను గమనించండి. ఈ పోస్టర్ భావాన్ని వివరించండి.

VI. ప్రశంస మరియు సున్నితత్వం

14. నైజీరియాలోని సంప్రదాయ దుస్తుల మీద వేసే "కంపాలా డిజైన్" పట్ల మీ అనుభూతిని వివరించండి.